# గూటికి చేరిన పక్షులు

బాలభానుడు భూలోకంలో అడుగుపెట్టాడు. అతనికి ముందుగానే పక్షులు లేచాయి. జంతువులు లేచాయి. కొందరు మనుష్యులులేచారు. లోకమంతా ఎంతో సందడిగా ఉంది. ఎవరి పనులతోవారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అయినా కొంత మంది ఇంకా నిద్రమంచాలమించి లేవలేదు. వాళ్ళకి అంత అర్జంటు పనులు లేకపోవచ్చు. ఉన్నావాటిని చెయ్యటానికి బద్ధకంకూడా కావచ్చు.

"ఈరోజు కాఫీ చాలా రుచిగా వుందోయ్" అన్నారు సుందరంగారు భార్యనుద్దేసించి.

ఆవిడ కూడా ఓగ్లాసులో కాఫీతాగుతోంది. అయనకి ఎదురుగా గోడకానుకుని నేలమీద కూర్చుంది.

కాఫీ రోజూలాగే ఉన్న కాఫీ పెట్టి అందించిన భార్యను అలానడం ఆయన కలవాటు.

అలా అనగానే భార్య కళ్ళలో మెరిసిన మెరుపు ఆమె ముఖంలో తొంగిచూసె సిగ్గుదొంతర్లు తడుముకోడం ఆయన కలవాటు రోజూ ఆయన మాటకోసం ఆవిడ ఎదురు చూస్తూ వుంటుంది. "రోజూలాగె తయారు చేశాను. నిజంగా అంతరుచిగా ఉందా" అంది పమిటకొంగు ఒకమాటు సర్దుకుని ఆయన కేసి చూస్తూ, "నిజంగా ఈరోజు చాలారుచిగా ఉందోయ్" అన్నారు ఆయన ముసిముసిగా నవ్వుకుంటూ.

రోజూ కాఫీతాగేటప్పుడు భోజనంచేసేటప్పుడు ఇద్దరు అలా కాసేపు సంభాషణచేసి సంతోషంలో ఉంటారు. రిటైరయిన వయసు వచ్చిన తరువాత భర్తకి భార్య, భార్యకు భర్తతో డంటారా అలా ఎవారి మనస్సులు, మాటలు కలుస్తాయో వారి జీవితాలు. ఆనందంగా గడిచిపోతాయి. లేకపోతే వారి జీవితాలు కప్పల తక్కెడ సామతలా ఉంటాయి.

పొయ్యిమీద పెట్టిన కుక్కరు విజిలురావడంతో ఆవిడ లేచింది. ఆయన తాగి పక్కకు పెట్టిన కాఫీగ్లాసు అందుకుని తను తాగిన గ్లాసు అందులోవేసి వంటింట్లోకి నడిచింది.

అప్పటికి ఉదయం 8 గం. అయింది. ఒక పదేళ్ళపిల్ల దగ్గరగా వేసిన తలుపులు తోసుకుని లోపలకి అడుగుపెట్టింది.

"ఎవరు కావాలమ్మా !" అడిగారు సుందరంగారు.

"శోభగారు కావాలండి"

"ఇంకా లేవలేదు. ఏమైన చెప్పాలా"

"అవునండీ. మాపిన్ని ఈపూట ఆఫీసుకి శలవు పెట్టింది. లీవు లెటర్ ఇచ్చెయ్యమంది"

"అలాగా! ఇలాతేనేనిచ్చేస్తానమ్మా!"

ఇంతలో ఎవరిదో కొత్తమాట వినపడడంతో లలితమ్మగారు ఇవతలకు వచ్చింది.

"అలీవు లెటర్ తీసుకుని దాచవోయ్ కోడలులేచాకా ఇచ్చేయే" అన్నారు.

ఆయనకు అందించ బోయిన ఆలెటరు ఆపిల్ల ఆవిడ చేతి కిచ్చి "తప్పకుండా ఇచ్చేయండి. లేకపోతే మాపిన్ని తంతుంది" అంది కా స్త భయంగా.

"ఇస్తాలే అమ్మ! నువ్వెళ్ల" అంది ఆవిడ.

తుర్రున పారిపోతున్న ఆపిల్లను చూసి 'ఎంత చురగ్గా ఉందో చూశావా. పెళ్ళినాటికి నువ్వూ ఇలాగె గెంతుతూ ఉండె దానివి ఇప్పుడిలా ఒళ్ళువచ్చాక లేవలేకపోతున్నవ్' వయసు వచ్చాక ఒళ్ళు కూడా అందమే ఇస్తుందోయ్"

"అందానిదే ముందిలెండి. రోజూలు ఇలా వెడితే అంతే చాలు"

"ఒదినా ఏం చేస్తున్నవ్" అంటూ ఇంట్లోకి అడుగు పెట్టింది ఒమధ్య వయస్కురాలు.

"నువ్వా! గీతా! రా! లోపలికి" అంటూ ఆదరంగా పిలి చింది. లలితమ్మ.

సీత లోపలకి రాగానె పక్కనున్న కుర్చీ చూపించి

కూర్చో "సీతా! బాగున్నవా" ఆప్యాయంగా పలకిరించింది ఆవిడ.

"బాగానె ఉన్నా ఒదినా"

"ఎప్పుదొచ్చావమ్మా!" అడిగారు సుందరంగారు. తర్వాత భార్య కేసిచూసి "వట్టి కబుర్లేనా! కాఫీ ఇవ్వవోయ్" అన్నారు "ఇప్పుడే తాగివచ్చా. ఇప్పుడు కాఫీ నాకేమీవద్దు. రాత్రి మా

అన్నయ్యగారింటికి వొచ్చాను మీ కోడల్ని పెళ్లయ్యాక చూడలేదు కదా! చూసి పోదామని వచ్చాను" అంది సీత.

లలితమ్మగారి పుట్టింటికి ఎదురుగా ఉంటుంది సీతా వాళ్ళ ఇల్లు. దూరపుచుట్టరికాలైనా స్నేహబంధా లెక్కువ. అలాగె చూద్దువుగానికోడల్ని ముందు కాస్త కాఫీ తాగు సీతా "కలిపే ఉంది. పట్టుకొస్తానుండు" అంటు లేచింది లలితమ్మగారు. సుందరంగారు కబుర్లలోకి దించారు.

ఆవిడ కాఫీ పట్టుకొచ్చి ఇచ్చింది. ఒద్దంటూనే తాగుంది సీత.కాఫీ తాగికప్పుసాసరు పక్కన పెట్టబోయింది. లలితమ్మగారు కాస్త మడివంట చేస్తుంటే హధారణంగా ఎంగిలికప్పులు ముట్టు కోరని జ్ఞాపకం వచ్చి లేచి మోరీలో పెట్టబోయింది. ఆవిడ వద్దు సీతా నువ్వు పెట్టడమేమిటి అంటున్నావి నిపించుకోలేదు.

"సీతను చూసిన సుందరంగారు" సానపెట్టిన వజ్రంపిల్ల ఏ ఇంటి కెళ్ళినా ఇటిడింమంది సుఖపడుతారు అనుకున్నారు.

'ఎంతైన బుద్ధిమంతురాలు ఆతల్లి పెంపకం అటువంటిది' అనుకుంది లలితమ్మగారు.

అప్పటికి టైం 8 గం॥ 30 ని॥ అయింది.

ఒక్కసారి వాచీ చూసుకున్న సీత "ఒదినా ఇంకనే వెళ్ళాలి. మీ కోడల్ని చూడాలి" అంది.

ఆ ముసలిదంపతుల గుండెలు ఒక్కసారి గబగబాకొట్టు కున్నాయి. కోడలింకా లేవలేదు. అలాపైకి చెబితే ఆపిల్ల చుట్టా లందరితో చెప్పేస్తుంది. చెప్పక తప్పేటట్టులేదు. ఇంతవరకు లేచి

వస్తుందేమోనని మేడమెట్లకేసి చూస్తూనె ఉన్నారు. లేచిన జాడలేదు.

లేపితే లేస్తుందో నోటికి ఎంతమాటవస్తే అంతమాట అనేస్తుందో. అనడానికి ఆమెకు బాధలేకపోయినావినే ఓపిక వాళ్ళకి లేదు. వారి గుండెరంపపుకోత కోస్తోంది.

అందుకే "ఇప్పుడే చూద్దువుగాని" అంది మాటలు తడబడుతూ లలితమ్మగారు.

"అవేంగమనించని సీత" మేడమీద ఉందా! నేనేవెడతా! అంది.

"నేనేపిలుస్తా! నువ్వు కూర్చోవమ్మా" అంది లలితమ్మ ఇంక తప్పేటట్టులేదు. మేడమెట్లు ఎక్కడం ప్రారంభించిది. కాళ్లు వణుకుతున్నాయి. అడుగుపడటంలేదు. అయినా తప్పదు. మీదికెళ్ళి తలుపుతడుతూ "బాబూ! తొమ్మిదవుతోంది" అంది కొడుకునుద్దేసించి.

లోపంనుంచి సమాధానంలేదు.

"బాబూ! బాబూ! శోభనులేపరా! తొమ్మిదవుతోంది" అంది తిరిగి.

లోపల మంచందిగి వస్తున్న చప్పుడయింది. 'హమ్మయ్య' అనుకుంది.

"తలుపు విసుగ్గా తీసినకొడుకు "నీకెన్నిసార్లు చెప్పానమ్మా. శోభ నిద్రపోతూంటె లేపవద్దని" అన్నాడు తల్లిని విసురుగా.

"మన వూరునుంచి సీతక్క వచ్చింది. శోభను చూస్తుం డిట కాస్త లేచి రమ్మనరా" అంటూనే ఆవిడ కిందికి వచ్చేసింది. అక్కడే ఉంటే ఏం మాటలు వినవలసి వస్తుందోనని ఆవిడభయం "వస్తోంది కూర్చో సీతా! భోజనంచేసి వెళ్ళకూడదు" అంది లలితమ్మ.

"మావదినగారు! ఎదురు చూస్తూ వుంటుంది. ముందే చెప్పింది. ఎక్కడాయ్యే భోజనం చెయ్యొద్దని" అంది.

"అత్తయ్యా! పిలిచారా" నోట్లోటూత్ బ్రెష్‌పెట్టుకుని మేడదిగి వచ్చింది. నైలక్స్‌నైట్ గౌనులో ఉన్న శోభ సుందరం గారు చూడలేక మొహం మరోవైపుకు తిప్పుకున్నారు. లలితమ్మగారు బాధతో మెలికలు తిరిగిపోయారు. ఆశ్చర్యం అణుచుకోలేని సీత నోరు వెళ్ళబెట్టి అలాగె చూస్తూ ఉండి పోయింది.

కాస్త ముందుగా తేరుకున్న లలితమ్మగారు "అవునమ్మ. మా సీత వచ్చింది. నిన్ను చూస్తుందిట" అంది నోరుపెగల్చు కొని.

కాస్త చిరునవ్వు విసిరిన శోభ "నా కాఫీసు టైం అవు తోంది ఇంకాస్నానం చెయ్యాలి" అంటూనే తిరిగి మేడమెట్ల వైపు వెళ్ళబోయింది.

సీత ఆ దంపతులస్థితి గ్రహించుకుంది ఏమనడానికి మనస్సు అంగీకరించలేదు. అందుకే ఇంకా వస్తా పిన్నీ అంటూ లేచింది. "బొట్టెడతానుండమ్మా" అంటూ ఆవిడ కుంకుమ భరిణీ తెచ్చి బొట్టు పెట్టింది.

సీత మరోసారి వెడతానని చెప్పి వెళ్ళిపోయింది. సుందరం గారు మాట లేకుండా అలాగే ఉండి పోయారు "కనీసం ఆ నైట్ గౌను మార్చుకుని రావలసింది. పోనీ అలాటూత్ బ్రెష్ నోట్లో లేకున్నా బాగుండేది."

ఏవైతే బాగుండదని ఇంతవరకు దాచారో అంతకంటె కూడా కోడల ప్రవర్తన నచ్చలేదు. ఏమి అనడానికి నోరు రాలేదు.

లలితమ్మగారు వంటింట్లోకి వెళ్ళి వంట పని పూర్తి చేసింది. అన్ని పట్టుకొచ్చి డైనింగ్ టేబులుమీద సర్దేసింది. కొడుకు, కోడలు భోంచేసి వెళ్ళి పోయాక ఆవిడ ఎంగిలికంచం తీసి భర్తకు అన్నం పెట్టితను తింటుంది. అందుకే అన్ని సర్దే సుంది. అన్నీ సిద్ధంగా లేకపోతే వచ్చి విసుకుంటుంది కోడలు అన్ని సర్దినా ఒక్క వస్తువ అనుకోగానె కనబడకపోతే విసు క్కుంటూనె ఉంటుంది.

అందుకే అన్ని మరీసారి చూసుకుంది లలితమ్మగారు అప్పుడు గుర్చు వచ్చింది ఆవిడకు ఇందాక ఆపిల్ల పట్టుకొచ్చి ఇచ్చిన లీవు లెటర్ సంగతి.

కొడుకును "బాబూ! అంటూ పిలిచి ఆపిల్ల లీవులెటర్ పట్టుకొచ్చి ఇచ్చిందిరా! మీ ఆవిడకు ఇచ్చేసెయ్యి ఇదో చూడు నాయనా! మీ నాన్నగారి ఎదురుగా కోడలు అలాగౌనులో తిరిగితే బాగుండదురా! పోనీ ఎవరులేకుంటే ఫరవాలేదు అలాటూత్ బ్రెష్ నోట్లో పెట్టుకుని సీతకు ఎదురుగుండా రావలసితీదురా" అంది అంతవరకు మనస్సులో మధనపడుతున్న విషయాన్ని మెల్లిగా

బయట పెడుతూ అవన్నీ మీకెందుకమ్మా. ఏదో కృష్ణా! రామా అంటూ ఉండక దానిజోలి ఎందుకు. అయినా చెబుతాలె" అంటునే తల్లి చేతిలోని లెటరు లాక్కుని మీదికి వెళ్ళాడు. అంతే శోభ కిందికి వస్తూ నాకోసం ఎవరైనా వస్తే నన్నులేపరు? ఈ ఇంటికి తినిపోవడానికి తప్ప అడ్డమైన వాళ్లకోసం నన్ను లేపుతారు" అంది చిందులు తొక్కుతూ "ఆపిల్ల చిన్నపిల్ల కూర్చోమంటే కూడా కూర్చోకుండా లెటరిచ్చి వెళ్ళిపోయింది. అంతేకాని నిన్ను లేపకపోవలని కాదు సంజాయిషీ చెప్పుకుంది లలితమ్మ ఆమాటకు రెచ్చిపోయిన శోభ "ఛీ! ఛీ! ఈ కొంపలో నేనుండలేను. నేను గౌనేసుకున్నా వాళ్ళకే కావాలి స్కూటర్‌మీద వెళ్ళినా వాళ్లకే కావాలి అంది విసుగ్గా.

"శోభా! టైమవుతోంది. వచ్చి భోజనం చెయ్యి" అన్నాడు బతిమాలే ధోరణిలో భార్యతో కొడుకు శేఖర్.

నాకు తినాలనిలేదు. నీకాకలిగా వుంటే నువ్వుతిను "అంటూనె బాగ్ భుజాన్ని తగిలించుకు బోయింది శోభ.

"భోజనంచేసి వెళ్లమ్మా." అంది లలితమ్మగారు తన అవమానాన్ని లోపలే మింగుకుని ఆవిడకు కొడుకంటె కోడలి కంటె మనస్సులో బాధగా ఉంది. కాని ఏమీ చెయ్యలేకపోయింది. పెంచి పెద్దచేసిన కన్నతల్లిని అర్థం చేసుకోలేక పోయాడు కొడుకు అనుకుంది.

"రా! శోభా! నేవడ్డిస్తా" అంటూనె కొడుకు ఆమె రావటం చూసి తన ప్లేటులో ఆమె ప్లేటులో పెట్టబోయాడు. తను ఎదురుగా కొడుకు ఆపని చెయ్యడం చూడలేని ఆతల్లి కొడుకు చేతిలోని గరిటెను లాక్కుని తానే వడ్డించింది.

అత్త, భర్త, ఇద్దరూ బతిమలగా వచ్చింది శోభ అన్నం కలుపుకుంటూ "ఏం కూరా!" అడిగింది.

"బీరకాయికూర" అంది ఆవిడ.

"ఈ కూర తప్ప మరేంకూరలులేవా? మీకు కావలసి వస్తే వేరుగా వండుకోండి. శేఖర్ నీకు తెలుసుకదా! నేను తినని" అంటూనె ప్లేటులో చెయ్యికడుక్కుని లేచిపోయింది. ఆమె వెనకే అతను కూడా చెయ్యికడుక్కుని లేచాడు.

ఎదురుగా నిలబడి చూస్తున్న ఆతల్లి గుండెను ఎవరో చెయ్యిపెట్టి పిండినట్లయింది. నిలబడలేక వంటింట్లోకి వెళ్ళిపోయింది స్కూటర్‌స్టార్టు అయిన చప్పుడు విన్న తరువాత చీర కొంగులో కన్నీళ్ళుతుడుచుకొంటూ ఇవతలకు వచ్చింది. లలితమ్మగారు.

అంతవరకు ఏమీపట్టనట్టు గదిలో తలుపు దగ్గరగా పెట్టుకుని కూర్చున్న సుందరంగారు ఇవతలకు వచ్చారు.

ఆయన్ని చూడగానె ఆమె దుఃఖంకట్టలు తెంచుకు వచ్చింది.

"ఏమండీ! చూశారా! మన శేఖర్ ఎలా మారిపోయాడో.

నేనే చేశాననండి పొద్దునలేవలేని ఓపిక లేకపోయినా ఇంటిడి పనీ చేస్తున్నా ఆఖరికి అన్నం తిన్న కంచం కూడా నేనేతీస్తున్నా. ఆవిడ మేడమీద అ కాఫీ తాగివదిలేసిన గ్లాసులు కూడా నేనేకడుగుతున్నా" అంటూ బావురుమంది.

"అదేనీ తప్పోయ్ అలా చేసే నెత్తి కెక్కించుకున్నవ్ ఏం చేస్తావ్. బాధపడకోయ్ నువ్వలా బాధపడితే నీచూడలేకపోతున్న" అంటూ ఆయన కూడా కళ్ళుతుడుచుకున్నారు.

"లేదండీ చూశారా నైట్ గౌను వేసుకోవద్దని నేననలేదు. అలా ఎవరైన వస్తే బాగుండదన్నానండి"

"నీదే తప్పోయ్ వాళ్ళ సంగతిమనకెందుకోయ్. ఎలాగో అలాగ ఉండనీ."

"అది కాదండీ నేనేదివండినా తినదు. వంకలు పెడు తుంది. పోనీ అది చెయ్యదు. వాడు ఆ శేఖర్ చూడండి. ఒక్క మాట అనడు. పెళ్ళాన్నే వెనకేసుకొస్తాడు వాడు ఒక్కమాట నన్ను సమర్ధించినా ఆపిల్ల స్వభావం అంతేనని సరిపెట్టుకుంటాను" అంది మరింత జీరపోయిన కంఠంతో

"అడ్డాల్లో బిడ్డలు కాని గెడ్డాలు వచ్చాక బిడ్డలు కాదంటారు నువ్వూరుకోవోయ్." అన్నారు ఆయన అంతకంటె ఏమీ అనలేక.

"ఆ పెద్దాడూ ఇంతే చూశారా. ఆ కోడలెప్పుడూ మాయిల్లూ మాసామానూ, అంటూ ఉంటుంది. పైగా మనం వెళ్ళింది మొదలు డబ్బు ఖర్చుయిపోతోందని ఒకటే సణుగుడు. ఆకోపంతో పిల్లల్ని బాగ కొట్టేది."

"అందుకేకదోయ్ అక్కడ నుంచి ఇక్కడకు వచ్చేశాము ఇక్కడ నుంచి మనవూరే వెళ్ళిపోదామా" అడిగారు ఆయన.

"వెళ్ళిపోదామండి-ఇక్కడ నేనుండ లేనండి నా ఈరంపపు కోతనే భరించ లేకపోతున్నానండి. నిన్న పొద్దుట కాఫీ బాగులేదని

మోరీలో పోసేసింది. అంతవరకు ఎంతో బాగుంది కాఫీ అంటు తాగుతున్న శేఖర్ అది చూసి తను కూడా నా ఎదురుగానె మోరీలో పోసాండు" అంది ఆ సంఘటన తలుచుకోగానె మరోసారి ఏడుపు వచ్చింది ఆవిడకు.

"అవన్నీ దులిపేసుకోవాలోయ్" ఓదార్చబోయాడాయన. "నేను దులుపుకోలేనండి మనం వెళ్ళిపోదాం" అంది ఆవిడ. అలాగెనోయ్ "ముందు భోజనం చేద్దువుగానిరావోయ్" అన్నా రాయినా.

"మీకు టైం అయింది. ఏమిటో మర్చిపోయాను" అంటూ వాష్ బేసిన దగ్గర కెళ్ళి మొహం కడుక్కొని పమిటకొంగుతో తుడుచుకుంది. తర్వాత దేముడి దగ్గరకు వెళ్ళి కుంకుమ పెట్టు కొచ్చింది. ఇద్దరు అన్నం వడ్డించుకున్నారు.

సుందరంగారు బాంక్ మేనేజరు చేసి రిటైర్ అయ్యారు ఉద్యోగంలో ఎన్నోవూళ్ళు తిరిగారు. బాగానె నిలవ చేసు కున్నరు. వాళ్ళ పల్లెలో చక్కని ఇల్లు పొలం ఉన్నయి. అక్కడే ఉండి పోవాలని ఆయన కోరిక అక్కడ ప్రశాంతంగా గడిచి పోతుందని ఆయనకు తెలుసు ఇద్దరు కొడుకులుమంచి ఉద్యోగాలు చేస్తున్నరు. కొడుకులు కూడా వంటరిగా ఉండలేరని ఆతల్లి అనుకుంది. అందుకే కొడుకులిద్దలు శలవలకు వచ్చినప్పుడు "మీరు ఇక్కడెందు కమ్మా! అక్కడకి వచ్చేయండి" అన్నారు ఇద్దరూ కూడా.

కొత్తమోజు. దూరంగా ఉంటేనే చుట్టరికాలు బాగుంటా యని అనుభవంలోకి వస్తేగాని ఎవరికీ తెలియదు. తెలిసినా దానికి విలువ యివ్వరు.

ఇల్లు భూములు అమ్ముకుని వెళ్ళిపోదామని పట్టుపట్టింది. ఆవిడ, ఆయన వినిపించుకోలేదు. తన సంపాదనలో మూడు వంతులు చేసి కొడుకు లిద్దరికి చెరోవంతు ఇచ్చేశాడు. మిగిలినది తనకి భార్యకి. ఆయనకు తెలుసు అక్కడ ఎక్కువ కాలం ఉండలేనని. ఆయన కోడళ్ళ సంగతి, కొడుకుల సంగతి గమనిస్తూనే ఉన్నాడు.

ఇంట్లో ఒక భాగం అద్దెకిచ్చాడు - భూమి అమరకానికి ఇచ్చేశాడు.

ఇంట్లో ఫేషన్‌గా ఉన్న సామానులు మూటకట్టి చిన్నకోడలు కాపురానికి పంపించింది.

ఇంట్లో ఉన్న సరకులు మూటకట్టుకుని పెద్ద వాడింటికి బయలుదేరారు. చిన్న కోడలి పెళ్ళికి బంగారం ఎక్కువ పెట్టారని, ఆవిడకు సామాను ఎక్కువ ఇచ్చారని పెద్ద కోడలికి లోపల కోపం. అందుకే ఏదో వంకతో డబ్బుఖర్చని ససుగుతూనె ఉంటుంది.

ఒకరోజు కొడుకుపిలిచి "తమ్ముడు మిమ్మల్ని పంపించమని రాశాడు. ఎప్పుడెదతారు?" అన్నాడు.

"పెద్ద కొడుకు దగ్గరే తల్లిదండ్రులుండాలని సాంప్రదాయం ఈరోజుల్లో అవెవరికి కావాలి."

"రేపే వెడతాంబాబూ" అన్నరాయిన. ఆయనకు తెలుసు కోడలు విసుర్లు.

"ఆవిడకు కూడా! అక్కడ విసుగ్గా ఉంది. అందుకే రెండవ కొడుకు దగ్గరకి వెళ్ళడానికి చాలా సంతోషించింది.

రెండవ కోడలు బాగా చదువుకుంది. పైగా చిన్నతనం నుంచి వంటరిగా తిరిగింది.

అందుకే ఎవరన్నా లెక్కలేదు బాగాచదువుకుంది. కొత్తలో ఉద్యోగంలేదు. కొడుకు కాంప్‌కివెళ్ళాక కోడలు అత్తగార్ని ఇంట్లో పెట్టి క్లబ్బులకని, పిక్నిక్‌లకని పోయేది. కొడుకుతో చెబితే గొడవలొస్తాయిని ఆమె చెప్పేది కాదు.

తర్వాత ఉద్యోగం వచ్చాక అత్తగార్ని ఒకపనిమనిషికంటె అర్ధాన్నంగా చూస్తోంది. ఏం చెయ్యలేకపోయింది. కోడలు సంపాదన రావడంలో కొడుకు కూడా పూర్తిగా మారిపోయాడు. ఆవిడ కొంగుపట్టుకు తిరుగుతున్నాడు. ఆవిడమాట వేదం అతనికి.

అదంతా జ్ఞాపకం వచ్చేటప్పటికి భోజనలే సరిగా సహించ లేదు. కాసేపు మంచాలమీద వాలారు ఇద్దరూ ఇంతలో సాయం కాలమయింది.

కొడుకు కోడలు వస్తారని టిఫిన్లు చేసింది రోజు ఆరు గంటకి స్కూటర్ వచ్చి ఇంటి ముందు వాలేది.

భోజనానికి ఆలస్యమయితే ఎక్కడ విసుక్కుంటుందోనని ఆవిడ భయం.

ఆమెకు నచ్చిన విధంగా తయారు చేసింది. రోజు అలాగె చేస్తుంది. ఆమెకు కళాకళలు తోచిన్నాడు తింటుంది. లేన్నాడు అరుస్తుంది

అందుకే హడావిడి. ఆ హడావిడిలో ఆపిడ కాలిమీద పడింది వేడివేడి అన్నంగిన్నె కెవ్వుమని అరిచింది. కాలుబాగానె కాలింది. ఆయన వెంటనే ఆటో పిలిచి డాక్టరుదగ్గరకు తీసుకు వెళ్ళారు. ఇంజక్షనిచ్చి మందువేసి బాండేజి కట్టి ఇంటికి పంపాడు. అడుగుతీసి అడుగు వెయ్యలేకపోయింది. ఒకపక్క కడుపులో బాధ మరోపక్క చాకిరీ బాధ.

"మనూరు వెళ్ళిపోదామండీ" అంటూ ఆయన ఒడిలోపడి వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఏడవకోయ్. నేనున్నాగా నీకు నేను నాకు నువ్వు ఉన్నాంగా తోడూ-నీడా" అన్నారు.

ఇంతలో కొడుకు ఇంటికివచ్చాడు. వెనక్క ఆవిడలేదు. ఎవరూ పలకరించుకోలేదు.

కొడుకు మేడమీదికి వెళ్ళాడు. కాసేపట్లో పెద్ద హేర్‌బాగ్ భుజాన్ని తగిలించి కిందికి దిగుతున్నాడు.

"శోభ వాళ్ళ పుట్టింట్లో కొన్నాళ్ళు ఉంటుందట. అందుకే బాగ్ పట్టుకెళుతున్నా? నేను కూడా అక్కడేఉంటా లేకపోతే ఆమెకు ఆఫీసుకు వెళ్ళి రావడం కష్టం" అని ముందుకు అడుగెయ్య పోయాడు.

""ఆగరా! ఆగు అన్నాడు సుందరంగారు. అది ఆజ్ఞగా లేదు. మందలింపు. అతను చేసేది తప్పు చెప్పలేరు. వెళ్ళమ లేదు.

"మేమే వెళ్ళిపోతున్నాం. మాకోసం మీరు ఇల్లువదలక్కర లేదు" ఇదిగో ఇంటి తాళంకప్ప అంటూ అక్కడ గిరాటు వేశారు.

గబగబా ఇవతలున్న బట్టలు బాగ్‌లో కుక్కుకొని ఆటో కోసం వీధుల్లోకి వెళ్ళాడాయన

ఆతల్లి లోపలగదిలో పడుకుని ఉంది.

ఆ ఆటోరాగానె సామాను అందులో పెట్టాడాయన. ఆటో అతన్ని ఇటు రాబాబూ అంటూ పిలిచాడు. గదిలోకి తీసుకు వచ్చి పడుకున్న భార్యను సాయం పట్టమన్నాడు. శేఖరం ఆశ్చర్యంగా ఏమైంది "అమ్మా అన్నాడు" కాలింది అంతే "వస్తాబాబూ! జాగ్రత్తగా ఉండండి. వేళకి భోజనం చెయ్యరా" అంటూనెవచ్చి అంతులేని బాధలో కళ్ళు తుడుచుకుంటూ ఆటో ఎక్కింది.

ఆమె పడిపోకుండా ఆయన పట్టుకున్నారు. ఆ కొడుకు గుండె కరిగిపోయింది ఆపగచల్లారి పోయింది. అమ్మా! ఉండండి అనలేకపోయాడు.

పగలల్లా తిరిగి ఎదిగిన పక్షులన్ని గూటికి చేరుకుంటాయి. పిల్లలు పెద్ద వాళ్ళయిన తరుహత పిల్లలతో సంబంధమేలేదు. హాయిగా లోకంలో మసలుతాయి.

సాయంకాలం ఆమె ఆయనబయట కూర్చున్నారు.

ఇన్నాళ్ళు పంచారంలో ఉన్నటే శాఖయి. "ఇదిమన గూడు లలితా" అన్నారాయనా"

"ఇప్పుడే దీని ప్రాధాన్యత తెలిసిందండీ. ఇదిలేదని దేలిస్తే వాళ్ళింకా ఎంత ఈసడించేవారో.

"అది వాళ్ళ స్వభావాన్నిబట్టి ఉంటుంది అందరూ అలా ఉంటారనికాదు. లలితా. ఏదైన ఆపక్షుల్లాగె మనగూటికి మనం చేరుకున్నాం" ఆయన కళ్ళు తుడుచుకున్నారు.